విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 14 మార్చి 2024 8 పేజీలు

టీడీపీలో ఆ మూడు నియోజకవర్గాలపైనే

ఉత్కంఠ

- దర్శిలో తెరపైకి కొత్త పేర్లు
- మార్కాపురం, గిద్దలూరులో కందుల, ముత్తుములలో టెన్షన్
- నేడో రేపో టీడీపీ రెండవ జాబితా విడుదల

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ రెండవ జాబితాపై ఉత్కంఠ నెలకొంది. జిల్లాలో 8 నియోజకవర్గాలకు గాను ఐదు నియోజకవర్గాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. ఇక దర్శి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థుల ఎంపిక ఉత్కంఠగా మారింది. దర్శి నియోజకవర్గం నుంచి అయితే రోజుకో కొత్తపేరు వినిపిస్తుంది. గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల ఇన్‌చార్జిలుగా ఉన్న కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి ఇరువురు టెన్షన్‌లో ఉన్నారు. టిక్కెట్లు దక్కుతాయా లేదా అన్న ఆలోచనల్లో ఇద్దరు సతమతమవు తున్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. జిల్లాలో జనసేనకు ఒక నియోజకవర్గంను కేటాయించే అవకాశం ఉన్నట్లు నిన్న మొన్నటి వరకు ప్రచారం జరిగింది. ప్రస్తుతం కూటమిలో జరిగిన పరిణామాల నేపథ్యంలో జిల్లాలో జనసేనకు సీటు దక్కే పరిస్థితి లేదు. పెండింగ్‌లో ఉన్న మూడు నియోజకవర్గాలు కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులనే ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేయనుంది. ఈ నెల 17వ తేదీన చిలకలూరి పేటలో కూటమి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ఈ లోగా పెండింగ్‌లో ఉన్న నియోజకవర్గాల జాబితాను తెలుగుదేశం పార్టీ ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో జిల్లాలోని దర్శి నియోజకవర్గం నుంచి బరిలో ఎవరు ఉంటారనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటి వరకు దర్శి నియోజకవర్గంను కూటమిలో భాగంగా జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరిగింది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో దర్శి కూడా టీడీపీకే దక్కే అవకాశం ఉండటంతో ఆ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసేందుకు రోజుకో కొత్తపేరు తెరపైకి వస్తుంది. తాజాగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య కుమార్తె డాక్టర్ లక్ష్మి పేరుతో పాటు మాజీ ఎమ్మెల్యే బాచిన మిగతా 2లో...

16న ముహూర్తం ఖరారు..

- ఒంగోలు ఎంపీ మాగుంట టీడీపీలో చేరిక
- తాడేపల్లిలో చంద్రబాబు నాయుడు నివాసంలో చేరుతున్నట్లు ప్రకటన
- మాగుంటతో పాటు ఆయన కుమారుడు..

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తన తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఈ నెల 16వ తేది సాయంత్రం 4 గంటలకు తాడేపల్లిలోని చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు తమ కార్యాలయం నుండి అధికారిక ప్రకటన వెలువడింది. 2019లో వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన మాగుంట శ్రీనివాసరెడ్డి గత వారం వైసీపీకి రాజీనామా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంప్రదింపులు చేసి ఈ నెల 16వ తేదీన ముహూర్తం ఖరారైంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి బరిలో దిగుతున్నట్లు ఇప్పటికే మాగుంట ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ తరపున రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగనున్నట్లు ఖరారైంది. గత 33 సంవత్సరాలుగా రాజకీయాల్లో క్రియాశీలకంగా మాగుంట కుటుంబం ఉంది. మాగుంట సుబ్బరామిరెడ్డి మరణ అనంతరం ఆయన భార్య మాగుంట పార్వతమ్మ రాజకీయాల్లోకి ప్రవేశించారు. వారి వారసులుగా శ్రీనివాసరెడ్డి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎంపీగాను మిగతా 2లో...

బీసీల ప్రగతి..టీడీపీ సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యం

వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : బీసీల ప్రగతి టీడీపీ సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బుధవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమమును పట్టణ, మండలం బీసీ నాయకులతో నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామన్నారు. పెన్షన్లు నెలకు 4 వేలకు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 30 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరిస్తామన్నారు. అవినీతి లేకుండా నీతి, నిజాయతీతో పనిచేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నా తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ మిగతా 2లో...

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కలెక్టర్ పి.రంజిత్ భాష

విశాలాంధ్ర - బాపట్ల : పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ భాష పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో గుర్తింపు కల్గిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందన్నారు.ఇప్పటివరకు వివిధ రకాల ఫారంలు 4700 పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని కూడా పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.అదేవిధంగా పోలింగ్ స్టేషన్‌కు రాలేని 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు,దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ అవకాశం ఉందని,అయితే నోటిఫికేషన్ విడుదలైన 5 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అవకాశం ఉన్నంతమేరకు పోలింగ్ స్టేషన్‌కు హాజరై ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వృద్ధులను, దివ్యాంగులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో వైకాపా నాయకులు మాల్యాద్రి, టీడీపీ నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ భాషా,బిజెపి నాయకులు రామకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, బీఎస్పీ నాయకులు కాగిత కోటేశ్వరరావు, సీపిఐ(యం) నాయకులు కోటేశ్వరరావు,ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

18న ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్

జిల్లా పరిధిలోని కొరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద నేషనల్ హైవేపై 5 కి.మీ పొడవునా అభివృద్ధి చేసిన రోడ్డుపై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ ఈనెల 18 న నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బాపట్ల ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ జె.పి యాదవ్,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్,నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విషయమై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున,ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులతో మాట్లాడి,తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విషయంలో భాగస్వామ్యమయ్యే శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు.ఆయా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు జిల్లా పంచాయతీ అధికారి చేపట్టాలన్నారు.అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా మొబైల్ టాయ్ లెట్లను ఏర్పాటు చేయవలసిందిగా మిగతా 2లో...

జిల్లాలో రూ.1.56 కోట్ల చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకం కింద జిల్లాలోని 193 మంది లబ్ధిదారులకు 1.56 కోట్ల చెక్కులను అందజేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్‌ను బుధవారం న్యూఢిల్లీ నుండి ఆవిష్కరించగా, బాపట్ల కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్, ఇతర అధికారులతో కలసి వర్చువల్‌గా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ షెడ్యూల్ కులాల ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జాతీయ వెనుకబడిన కులాల ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్త్రీ నిధి కార్పొరేషన్ ల ద్వారా జిల్లా లోని 193 మంది లబ్ధిదారులకు ఒక కోటి 56 లక్షలు విలువ గల చెక్కులను అంద జేసామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి జె.రాజ డిబోరా, ఎస్సీ కార్పొరేషన్ ఈఓ నరసింహారావు పాల్గొన్నారు.

సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహాలు పునరుద్దిస్తామన్నారు. చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తామన్నారు. చంద్రన్న భీమా రు.10 లక్షలతో పునరుద్దిస్తామన్నారు. జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ జనసేన టీడీపీ,బిజెపి సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యా పథకాలు అన్ని పునరుద్దిస్తాం,బీసీ భవనాలు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. బాపట్ల ఎయిర్ ఫోర్స్ అధికారులు కోరినట్లుగా 400 మంది సౌకర్యంగా కూర్చునేవిధంగా విఐపి గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా అగ్నిమాపక శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ వారు తమకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించాలన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాట్లు గురించి నేషనల్ హైవే, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఎయిర్ ఫోర్స్ అధికారి విజయ్ మీనన్, నేషనల్ హైవే ఆథారిటీ పిడి విద్యాసాగర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

16న ముహూర్తం ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేగాను, ఎంఎల్‌సిగాను పనిచేశారు. 1998, 2004, 2009లో ఒంగోలు ఎంపీగా కాంగ్రెస్ తరపున గెలుపొందారు. 2014 ఎన్నికల సమయానికి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2017న ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరపున ఎంఎల్‌సిగా టీడీపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం 2019లో టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే గత కొంతకాలంగా వైసీపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని పక్కనపెట్టింది. రాజకీయంగా ప్రత్యర్థులను దూషించడంలో వెనుకంజవేసినందుకా లేకుంటే ఢిల్లీ లిక్కర్ స్కాంలో మాగుంట కుమారుడు తన పేర్లు ఉన్నందుకా? కారణం ఏమైనప్పటికీ వైసీపీకి గత ఆరు నెలలుగా మాగుంట అడుగడుగునా అవమానాలు ఎదుర్కొన్నారు. దీంతో గత వారం ఆయన పార్టీని వీడాల్సి వచ్చింది. దీంతో మాగుంట ఈ నెల 16వ తేదీన తన కుమారుడితో కలిసి టీడీపీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది.

150 మందితో టీడీపీలో చేరిన నల్లమల్లి బాలు

- టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో వైసీపీకి చెందిన ఆర్యవైశ్య నాయకులు నల్లమల్లి బాలు టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. బుధవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామచంద్ర జనార్ధన్ రావు బాలుకి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దామచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచకాలను పరిశీలిస్తున్న పలువురు మేధావులు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. ఆలోచన పనులు టిడిపిలోకి రావడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందని హామీ ఇచ్చారు. నల్లమల్లి బాలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఎంతో బాగా అభివృద్ధి చెందుతుందని ఆశించామన్నారు. అయితే తమకు చేదు అనుభవమే మిగిలింది అన్నారు. రాష్ట్రంలో యువతకు ఒక ఉద్యోగం రాలేదన్నారు. వ్యాపార వర్గాలు కష్టాలు పాలు అయ్యాయి అన్నారు. యువతకు ఉపాధి కరువైందన్నారు. కల్తీ మద్యంతో రాష్ట్రంలోని ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటుందన్నారు. ఇదేమని ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెడుతూ జైలు పాలు చేస్తుందన్నారు. అరాచక పాలన అంతమొందించేందుకే తాను టిడిపిలో చేరుతున్నానన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి ఘన విజయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ 150 మంది వైసీపీకి చెందిన నాయకులు టిడిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆ బాలుని పలువురు అభినందించారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, టీవీ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఇటీవల మృతి చెందిన ఎఎస్సై మరియదాస్ సతీమణికి బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఫ్లాగ్ ఫండ్,విడో ఫండ్ చెక్‌లను అందజేశారు.జిల్లాలోని కొరిశపాడు పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సైగా విధులు నిర్వహిస్తూ మరణించిన ఎఎస్సై డి.దాస్, సతీమణి ఎస్తేర్ రాణికి విడో ఫండ్ రూ.50 వేలు ఫ్లాగ్ ఫండ్ రూ 25 వేల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ బాధిత పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధా కరమన్నారు. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి ఎల్లవేళల పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. సిబ్బంది నిర్వ హించిన విధులు, తీసుకొన్న చొరవ వెలకట్టలేనిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరిడెంట్ కే.రాధిక ఇతర డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించండి

విశాలాంధ్ర - బాపట్ల : రాజకీయ పార్టీలు అధికారంలోకి రావటానికి బీసీలకు కల్లబొల్లి మాటలు చెప్పి కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో రావడానికి బీసీల అభ్యున్నతికి ప్రత్యేక చట్టాలను,నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్న మాటలు అధికారం వచ్చాక నీటి మీద బుడగలుగా మారుతున్నాయన్నారు.ఇంకెన్నాళ్లు మభ్యపెట్టి బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.బీసీలకు సీట్ల కేటాయింపులో సముచిత స్థానం ఇవ్వని పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ మాట్లాడుతూ బీసీ నేతల రాజకీయ ఎదుగుదలకు ఏ పార్టీ అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలను ఆర్థిక వ్యాపారాలుగా చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంపై ఏ పార్టీ చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్,జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, కార్యదర్శులు మారం రవికుమార్, ఎన్ఎస్సి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని కుంట గ్రామంలో ఎరువుల దుకాణాలను అగ్రికల్చర్ ఆఫీసర్ కే బుజ్జి బాయి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రాఘవేంద్ర ఫెర్టిలైజర్స్ నందు స్టాక్ బోర్డులు పరిశీలించి స్టాక్ బోర్డులో నమోదు చేసిన విధంగా దుకాణం నందు అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. దుకాణంలో అన్ని రికార్డులు రాస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఎరువులు పురుగుల మందులు కొన్న దగ్గర బిల్లు తీసుకోవాలని నకిలీవే ఏమైనా వచ్చినట్లయితే బిల్లు ఉంటేనే దానిపై చర్య తీసుకోగలమని మండల వ్యవసాయ అధికారి తెలపడం జరిగినది.

ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని ఏవివి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు హిందూ కళాశాల అధ్యాపకులు నందనవనం శ్రీనివాసరావుకి ప్రసంగ సార్వభౌమ బిరుదు ప్రధాన కార్యక్రమం,సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీనివాసరావు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ,గురు శిష్య సంబంధం యొక్క గొప్పతనం, పిల్లలు నేర్చుకోవలసిన నైతిక విలువలను గురించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

చెంచుగరటయ్య కుమారుడు బాచిన క్రిష్ణ చైతన్య పేర్లు తెరమీదకు వచ్చాయి. వీరిలో ఒకరికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం దక్కనుంది. అయితే ప్రస్తుతానికి దర్శి టీడీపీ ఇన్‌చార్జిగా గత వారం రోజుల క్రితం శ్రీహర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్‌ను ఆ పార్టీ నియమించడం విశేషం. వీరెవరూ కాకుంటే గోరంట్ల రవినే ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దించే అవకాశం లేకపోలేదు. అదే విధంగా మార్కాపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సర్వేలో కందుల నారాయణరెడ్డికి పాజిటివ్‌గా రాకపోవడంతో ఆ నియోజకవర్గం నుంచి కొత్త అభ్యర్థిని బరిలో దించే ఆలోచనలో తెలుగుదేశం పార్టీ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే తెరమీదకు కొత్తపేర్లు వస్తున్నాయి. రెడ్డి లేదా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారికి టిక్కెట్టు కేటాయించే అవకాశం ఉంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే అన్నా రాంబాబు బరిలో ఉన్నారు. దీంతో టీడీపీ నుంచి కూడా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బరిలో నిలిపితే ఎలా ఉంటుందని పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక ఉత్కంఠగా మారింది. గిద్దలూరు నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ నుంచి బరిలో పోటీ చేసేందుకు లైన్ క్లియర్‌గా ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మొదటి జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో అశోక్‌రెడ్డి పరిస్థితి ఏంటనేది చర్చనీయాంశం మారింది. ఆ నియోజకవర్గం నుంచి అశోక్‌రెడ్డిని బరిలో దించుతారా కొత్త వ్యక్తికి అవకాశం కల్పిస్తారా అది కాకుంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో గిద్దలూరు కేటాయిస్తారా అనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. మొత్తం మీద చూస్తే గిద్దలూరు నియోజకవర్గం అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిపై కూడా ఉత్కంఠ నెలకొంది. నేడో రేపో రెండవ జాబితా విడుల కానున్న నేపథ్యంలో ఆ జాబితాలో మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజక వర్గాల అభ్యర్థుల పేర్లు ఉంటాయా ఉండవా అనేదానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె పూర్ణచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్ష తేదీ ఏప్రిల్ 21 తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్షల్లో చూపిన ప్రతిభ, రిజర్వేషన్ ప్రకారం ఆరవ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాల 9573036008-8500981198 మొబైల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు వెలిగండ్లలో వైయస్ఆర్ చేయూత

విశాలాంధ్ర-వెలిగండ్ల : నేడు నాలుగో విడత వైయస్సార్ చేయూత మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఏపీఎం లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో విడత 45 నుండి 60 సంవత్సరాలు కలిగిన 1572 మంది మహిళ లబ్ధిదారులకు 2,94,75000 మంజూరు చేసారు. ఇప్పటివరకు 106181250 రూపా యలు విడుదల చేశారని నేడు గురువారం వైయస్సార్ చేయూత నగదును అందించేందుకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీపీ రామన్న మహాలక్ష్మి, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి విచ్చేయుచున్నారు. కనుక మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది ,వాలంటరీలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

15 మంది మహిళలకు కు.ని ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 15 మంది మహిళల కు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య తెలిపారు. కొనకనమిట్ల మండలంతో పలు మండలాల నుంచి వచ్చిన మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామన్నారు.ప్రభుత్వం వారికి అందిస్తున్న పారితోషకం త్వరలో వారు బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేఖ స్టాఫ్ నర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో బుధవారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని జడ్పీటీసీ వెంకట్ నాయుడు ప్రారంభించారు.ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్న వారిని అభినందించారు. సీఎం జగన్ టైలర్ల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి షేక్ నన్ను, ఎంపీటీసీలు తిరుపతి, సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి పున:నిర్మాణం

- ఆలయ కమిటీ సభ్యులు సానికొమ్మ జగన్ మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మన జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు మండల పరిధిలో గొల్లపల్లి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం పునరుద్ధరణకు రూ.1.20 కోట్ల నిధుల మంజూరు విడుదల చేస్తూ జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ మేరకు స్వామి వారి పేరు మీద తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో గుడి పున:నిర్మాణ పనులు నిమిత్తం మ్యాచింగ్ గ్రాంట్ రూ. 20 లక్షలు రూపాయలు అమౌంట్ ను జమ చేయడం జరిగిందన్నారు.అలానే త్వరలో పనులు మొదలు పెట్టడం జరుగుతుందని ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు సానికొమ్ము జగన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎన్నికల నిర్వహణలో

ఎస్ఎస్‌టీ,ఎఫ్ఎస్‌టీ టీమ్‌ల బాధ్యత కీలకం

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్నికల నిర్వహణలో సెక్టార్ ఆఫీసర్స్, ఎస్ఎస్‌టీ,ఎఫ్ఎస్‌టీ టీమ్‌ల బాధ్యత కీలమని ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శ కాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్స్, ఎస్.ఎస్.టీ., ఎఫ్.ఎస్.టి టీమ్స్, వీఆర్ఓ లు, మహిళా పోలీసులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ ఆఫీసర్స్, ఎస్.ఎస్.టీ., ఎఫ్.ఎస్.టి టీమ్‌ల బాధ్యత కీలమని, ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో వచ్చే ఫిర్యాదులపై ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి టీమ్‌లు ఏ విధంగా స్పందించాలి అన్న విషయాలపై పూర్తిగా అవగాహన చేసుకొని విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎన్నికల నియమావళి ఎక్కడా అతిక్రమించకుండా చూడాల్సిన భాధ్యత ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి టీమ్ లపై ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో తహసీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్స్, , ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి టీమ్స్, వీఆర్ఓలు, మహిళా పోలీసులు ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. విజిల్ యాప్‌కు అనుసంధానంగా ఫిర్యాదులపై గూగుల్ కంప్లైంట్ ఫామ్ ను రూపొందించడం జరిగిందని, దీనిపై పూర్తిగా ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గూగుల్ కంప్లైంట్ ఫామ్ పై అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, జిల్లా ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఎనుముల మారుతి ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : నూతనంగా ఏర్పాటు చేసిన పీడీసీసీ బ్యాంకు అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఎనుముల మారుతి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో బుధవారం నూతనంగా పీడీసీసీ బ్యాంకును ఏర్పాటు చేశారు. ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మారుతీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతులు, ప్రజలు బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది, తిరిగి బ్యాంకుకు రుణాలు చెల్లించినట్లయితే అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. తక్కువ వడ్డీతో ఇస్తున్న రుణాలను తీసుకోవాలని తెలిపారు అనంతరం నూతన బ్యాంకు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు బ్యాంకు సీఈవో ఈ కోటిరెడ్డి, ముళ్ళమూరు బ్యాంకు మేనేజర్ శివ పార్వతి, సూపర్‌వైజర్ జి వెంకటేశ్వర్లు, బొప్పూడివారి పాలెం సొసైటీ అధ్యక్షులు గాదె నాసర్‌రెడ్డి, ఉమా మహేశ్వరపురం సొసైటీ అధ్యక్షులు చింతల కృష్ణారెడ్డి, సింగనపాలెం సొసైటీ అధ్యక్షులు మానం వెంకటరావు, పసుపుగల్లు సొసైటీ అధ్యక్షులు కుమ్మిత వెంకటరెడ్డి, పసుపుగల్లు సొసైటీ డైరెక్టర్ జిల్లెల మూడి శివయ్య, మాజీ సొసైటీ సెక్రటరీలు బోడపాటి నారాయణరావు, బోడపాటి చంద్రమౌళి, నరసయ్య ,కంది మల్ల ఈశ్వర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ప్రయాణీలకు అందుబాటులో ఉండాలి

- ఆర్టీసీ బస్సులు, బస్‌స్టాండ్ లోపలికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డికి వినతి

విశాలాంధ్ర-సింగరాయకొండ : గత కొన్ని సంవత్సరాలుగా సింగరాయకొండ బస్ స్టేషన్‌కి సంబంధించి సర్వీస్‌లో ఉన్న బస్సులు బస్ స్టేషన్‌లోనికి రాకుండా బైపాస్ మీద వెళుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందుల గురి అవుతున్నారని సింగరాయకొండ అప్డేట్స్ సభ్యులు బుధవారం సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్ లో పూర్తయిన ఆధునీకరణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్‌ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఆర్టీసీనెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి డీఎం శ్రీనివాసరావు వినతి పత్రాన్నిఅందజేశారు. సింగరాయకొండ బస్ స్టేషన్‌లోకి వంద పైగా సర్వీసులు రావాల్సి ఉన్నా ప్రస్తుతం 30 నుండి 40 సర్వీసులు మాత్రమే బస్ స్టేషన్ లోకి వస్తున్నాయని, నెల్లూరుకి మధ్యాహ్నం 1 గంట దాటితే సాయంత్రం 4 వరకు బస్సులు రావట్లేదని, విజయవాడ వెళ్లే ప్రయాణికులు కూడా ఇవే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు తెలిపారు. ఈ విషయమై స్పందించిన చైర్మన్ మరియు డీఎం సర్వీస్ లో ఉన్న బస్సులను నిలుపుదల చేసే విధంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్డేట్స్ సభ్యులు కాకా సాయి తేజ, చెన్నంశెట్టి హరిబాబు, షేక్ మస్తాన్, రాకేష్, దారుకుమల్లి పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

- పువ్వాడి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో సాగుతున్న అవినీతి అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని ఇరువురు రోడ్డు బూతు నెంబర్ 271 పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎలక్షన్ కమిటీ చైర్మన్ డివి మనోహర్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ సమీర్ బాబు, మండల మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌస్ బాషా భాష, ఇర్రి కోటిరెడ్డి, షేక్ ఖాజా,రహంతుల్లా, ఆర్ ఆర్ రఫీ, హజరత్, బత్తు మస్తాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో హెచ్ఎం పాడు మండల వాలంటరీలతో ఆత్మీయ సమ్మేళనం ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చే వారధులు వాలంటరీలు అన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,కనిగిరి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ,సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ,వైస్ ఎంపీపీ శోభ,సర్పంచ్ కత్తి రాజారావు,ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ -బుర్ర లక్ష్మీ దంపతులు దర్శించుకొని మొక్కులు తెరుచుకున్నారు. ఎమ్మెల్యే బుర్ర దంపతులతో పాటు పామూరు వైసీపీ మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి దంపతులు, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు- లలిత కుమారి, బుర్ర వెంకట సాయి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్రంలో తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన రావాలని ఆకాంక్షించారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన

విశాలాంధ్ర-పీసీపల్లి : త్వరలో జరగనున్న సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల పనితీరుపై ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ ఆరవ పద్మావతి మండల పరిధిలోని సెక్టార్ అధికారులు బిఎల్వోలు తదితరులు పాల్గొని ఈవీఎంల పనితీరును వివరించారు. సాంకేతిక సమస్యలు రాకుండా మిషన్ పనిచేసే విధానాన్ని వివరించారు.

పిల్లలను రాజకీయ ప్రచారానికి దూరంగా ఉంచాలి

- గుడ్ హెల్ప్ ఫౌండేషన్

విశాలాంధ్ర-కనిగిరి : దేశంలోని ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికలల ప్రచారం కోసం చిన్న పిల్లలను వినియోగించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసిందని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని టకరిపాలెంలో ప్రజలకు ఆహ్వాన కల్పించారు. ర్యాలీలు, ప్రచారం,ప్రకటనల్లో పిల్లలను దూరంగా ఉంచాలని లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఈ ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు.పోస్టర్లు, పాంప్లెట్ల పంపిణీ కానీ, నినాదాలు చేయడానికి కూడా పిల్లలను వాడకూడదని అన్నారు.ర్యాలీల సమయంలో తమతో పాటు చిన్న పిల్లలను తీసుకువెళ్లరాదు అని పేర్కొన్నదని ఈ నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈసీ వెల్లడించిందని అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు బాల కార్మికులు నిషేధం మరియు నియంత్రణ చట్టం 1986కి ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

వాలంటీర్ అందరి నేస్తం

వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ పథకాలాన్ని ప్రజల ముంగిటకు తీసుకుని వెళుతున్న వాలంటీర్ సేవలు అమూల్యమైనవి అని కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ అన్నారు. కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కనిగిరి మండలం వాలంటీరేలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ ఏర్పాటుచేసిన వాలంటీ వ్యవస్థతో గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి వాటిపట్ల అవగాహన కల్పించి వారికి ఆ పథకాలు దక్కేలా చేసింది మీ సేవలు మాత్రమే అని అన్నారు. వాలంటీర్లు ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరిని లబ్ధిదారులుగా చేర్చి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జడ్పీటీసి కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజ్, మండల కో ఆప్షనల్ సభ్యులు షేక్ రహీం, వైసీపీ జిల్లా రైతు సంఘం నాయకులు సురసాని మోహన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి : కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం యూనిట్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు బుధవారం మండలంలోని వెలిగండ్ల మునగపాడు కొనకనమిట్ల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఆ గ్రామాల్లోని నాయకులతో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం మార్కాపురాన్ని జిల్లా చేసేందుకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని బూత్ కమిటీ సభ్యులు యూనిట్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య కాశిరెడ్డిముక్కాలా శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరెడ్డి. నిశనం డేవిడ్, ఆయా గ్రామాల బూత్ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దద్దాలను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా మరియు మన కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా అత్యధిక భారీ మెజార్టీతో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించు కుందామని మండల మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, కనిగిరి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీలు కలసి మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో మరియు ఎస్సీ పాలెం నందు ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. వైసీపీ సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, సామెల్, ఇర్మియా, లోకయ్య, బొజ్జా సుబ్బారావు, నాగార్జున,సుధాకర్ రెడ్డి, మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ 80 లక్షలతో చేసిన మరుగుదొడ్ల ఆధునీకరణ, 4 కొత్త ప్లాట్ ఫారంల నిర్మాణం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, జోనల్ చైర్మన్ సుప్రజరెడ్డి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రజా సమితి పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని నాగులపాడు గ్రామంలో ఆంధ్ర ప్రజా సమితి పార్టీ కార్యాలయం మంగళవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి గట్టుపల్లి గోపాలరావు పాల్గొని పార్టీ కార్యాలయం ఆఫీసును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నాగులుప్పల పాడు మండల అధ్యక్షులు పాలడుగు శ్రామిక్, ఏపీఎస్ అభిమానులు సుజిత్, దాస్, శంకర్, వంశీ, రాఘవ, హేతంశ్రీ, ప్రేమ్ కుమార్, కిషోర్, లాజర్ పాల్గొన్నారు.

ప్రముఖ కవయిత్రి మొల్ల విగ్రహానికి భూమి పూజ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని తర్లుపాడు రోడ్‌లో గల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సమీపంలో బుధవారం 'కుమ్మరి శాలివాహన సంఘం" ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి కుమ్మర మొల్ల జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ బాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

గిద్దలూరులో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. గిద్దలూరు మండలంలోని పొదలకొండపల్లె గ్రామ పంచాయతీ వైసిపి నాయకులు చేరెడ్డి జయరామి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ, 5మంది వార్డు మెంబర్లు, విద్యాకమిటీ చైర్మన్ వారి అనుచరులు 250 మందితో సహ అధికార వైసీపీ పార్టీని వీడి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నుంచి టీడీపీలో చేరిన వారికి ముత్తుముల టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పొదలకొండపల్లె పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. వైసిపిని వీడి టీడీపీలో చేరిన చేరెడ్డి వెంకట రామిరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఆవుల రాజగోపాల్, వార్డు మెంబర్లు పందనబోయిన లక్ష్మి, పీక్కిలి రంగయ్య, దండు ఆశీర్వాదమ్మ, శనివారపు మోహన్ రెడ్డి,చేరెడ్డి వెంకట లక్ష్మమ్మ, సచివాలయ కన్వీనర్ యంబాడి కావేరి,ముత్యాల మల్లిఖార్జున, కాలువ భాస్కర్, ముత్యాల పాపయ్య, దండు రంగయ్య, ముత్యాల లక్ష్మయ్య, ఆగేపోగు మాధయ్య, కొండేపోగు ప్రసంగి, అంగసముద్రం కృష్ణ, కొమ్మునూరి చంటి, కాలువ దావీదు, దండు రంగస్వామి, గుర్రం జగన్, ఆగేపోగు రామయ్య, యంబాడి రోషయ్య,మద్రి రవి, చేరెడ్డి బయ్యపురెడ్డి, షేక్ బాషా, శనివారం తిరుపతి రెడ్డి, హరినాథరెడ్డి, చేరెడ్డి ప్రతాప్ రెడ్డి,కొత్తగడప సర్సిరెడ్డి, నంద్యాల ఖాసీం,నంద్యాల రమణ, కటారు పోలయ్య, తదితరులు టిడిపి కిర్ర్పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఇరగంరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుదతా మధుసూదన్ యాదవ్ ఉన్నారు.

పోలీసుల కవాతు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికల నేపథ్యంలో చీరాల రూరల్ పోలీసులు సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ నేతృత్వంలో పారా మిలిటరీ బలగాలతో కలిసి మండలంలోని ఈపురుపాలెం కూడలి నుండి బోయినవారిపాలెం వరకు పోలీసు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.వి శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై సంప్రదించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ ఏడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన 9 గంటల ఉచిత విద్యుత్‌ను ఉదయం 8 గంటల నుండి రైతులకు ఇస్తామన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌ను ఉదయం 6 గంటల నుండే రైతులకు ఇబ్బంది లేకుండా ఇవ్వాలన్నారు. అనంతరం పలు విద్యుత్ సమస్యలను గురించి వివరించారు, విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా రైతులను కోరారు. విద్యుత్ ఏఈ బ్రహ్మయ్య, జడ్పీటీసీ సభ్యురాలు ఆకురాతి పద్మిని, వ్యవసాయ అధికారి ఐ.సుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ దర్శి నియోజకవర్గ పరిశీలకునిగా శాసనాల

విశాలాంధ్ర-మార్కాపురం : జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం దర్శి నియోజకవర్గానికి పార్టీ పరిశీలకులుగా నియమితులయ్యారు. ఈ నెల 17 వ తేదీన టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో జరుగు భారీ బహిరంగ సభకు దర్శి నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించి విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని శాసనాల అన్నారు. మూడు పార్టీల పొత్తు అనంతరం మొదటిసారిగా చిలకలూరిపేటలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తదితర నాయకులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి విజయం తథ్యమని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, దేశానికి మోడీని ప్రధానిగా ప్రజలు కోరుకుంటున్నారని శాసనాల వీరబ్రహ్మం అన్నారు.

డ్వాక్రా మహిళల ఆర్థిక ఎదుగుదలకు కృషి

విశాలాంధ్ర - వేమూరు : డ్వాక్రా మహిళల ఆర్థిక ఎదుగుదలకు చేయూత పథకం తోడ్పాటును అందిస్తుందని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో చేయూత లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు నిండిన పేద, మధ్యతరగతి మహిళలకు చేయూత పథకం ద్వారా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతి వృత్తులు, ఉపాధి కల్పన యూనిట్లు ఏర్పాటు చేసు కునేందుకు చేయూత పథకం ద్వారా ఆర్థికంగా తోడ్పాటునిస్తున్నారన్నారు. ఎంతోమంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగో విడత చేయూత పథకం అందిస్తున్నట్లు తెలిపారు. డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చొప్పర కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టికి చేయూతనిస్తుందన్నారు. వేమూరు, భట్టిప్రోలు, కొల్లూరు మండలాల జడ్పీటీసీలు గాజుల హేమలత, ఉదయ భాస్కరి, చొప్పర సుబ్బారావు, వేమూరు చుండూరు, భట్టిప్రోలు కొల్లూరు మండలాల ఎంపీపీలు యల్లమాటి మోహనరావు, జాలాది రూబెన్,నాగమల్లేశ్వరి, నాంచారమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, వేమూరు సర్పంచి సజ్జా శ్రీలక్ష్మి తిరుపతమ్మ, వైసీపీ ఇంచార్జ్ అశోక్ బాబు సతీమణి శ్రీలక్ష్మి, వేమూరు రేపల్లె ఏరియా కో-ఆర్డినేటర్లు, 5 మండలాల ఏపీఎంలు, సీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరికల పద్మారావు,అప్పిరెడ్డి, కొండ శివప్రసాద్ రెడ్డి, బొల్లి ముంత ఏడుకొండలు,దాది సుబ్బారావు,దాసరి ముత్తయ్య, వేమూరు పిఏసీఎస్ అధ్యక్షులు గాజుల భాను, దున్న మేరేష్ బాబు, గోపాలం రాము, వైస్ ఎంపీపీలు మురాల రాంబాబు, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, జగన్‌ని ప్రజలు నమ్మొద్దు

సీపీఐ సీనియర్ నాయకులు జెబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ ప్రజలను నమ్మించి మోసం చేసిన మతోన్మాద మోడీ,ఆంధ్ర నియంత పాలకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమిని గెలిపించి దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందామని సీపీఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జెల్లి భాగ్య శ్రీధర్ పిలుపునిచ్చారు.బుధవారం సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భాగ్యశ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి అధికారం కోసం మాయ మాటలు మోసపూరిత పథకాలతో తిరిగి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని గుజరాతీయులకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, కంచర్ల యేసు రత్నం,కోకి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర - అద్దంకి : నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం అనమనమూరు గ్రామానికి చెందిన పలువురు వైకాపాన్ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం జొన్నతాళిలోని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో రవికుమార్‌ను కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ ఎమ్మెల్యే రవి కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో వల్లపు శ్రీను, వల్లపు వెంకటరావు, వల్లపు అనిల్, కుంచాల శ్రీను,కోటయ్య,తమ్మిశెట్టి శ్రీను,రమేష్‌తో పాటు పలువురు పార్టీలో చేరారు.

బహుజన భేరి జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చీరాల : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా మార్చి15వ తేదీ బహుజన భేరిని విజయవాడ విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంనకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి, నేషనల్ కో-ఆర్డినేటర్ ఆకాశ్ ఆనంద్,రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్,బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. చీరాల నియోజకవర్గ బీఎస్పీ కార్యకర్తలు,నాయకులు, బహుజన వాదులు,పూలే, అంబేద్కర్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని బహుజన రాజ్యస్థాపనకు మద్దతు తెలపాలని కోరారు. బీఎస్పీ నియోజకవర్గం ఇంచార్జి కాటి మార్క్,నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవి కుమార్,షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన కవిత్వం...మొల్లమాంబ సొంతం

- అడిషనల్ ఎస్పీ టీ.పీ విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : కవిత్వమయినా బోధనలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని ఈ కోవకు చెందినదే మొల్లమాంబ అని జిల్లా అడిషనల్ ఎస్పీ టీ.పీ విఠలేశ్వర్ అభిప్రాయపడ్డారు. విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడం ఆమె ప్రత్యేకత సొంతం అన్నారు. బుధవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ రామాయణంను వివిధ భాషలలో ఎందరో రచించారన్నారు. వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణం గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు భాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ. ఎస్.కే మౌలుద్దీన్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ పరిధిలో రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం గత నాలుగు సంవత్సరాలుగా రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలో రూ.2 కోట్ల 99 లక్షలతో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను వైకాపా చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, పంచాయితీరాజ్ డీఈ శేషయ్య, పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,హైమా సుబ్బారావు, నల్లబోతుల రాజ్ కుమార్, దివి జయరాం, అందే సుబ్బారాయుడు, అక్కల హరిబాబు, రమణయ్య, ధనుంజయ, గుంటూరు వెంకట సుబ్బారావు, బండారు జ్వాల, బీరక పరమేష్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మార్చి 17 ఆదివారం నాడు చిలకలూరిపేట మండలం బొప్పూడిలో జరిగే తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీల ఉమ్మడి బహిరంగ సభ ఏర్పాట్లకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు పార్టీల ముఖ్యనేతలు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మద్దులూరి మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.అనంతరం తెదేపా,జనసేన,భాజపా ముఖ్య నేతలతో కలిసి సభా స్థలాన్ని నారా లోకేష్ పరిశీలించి తగు సూచనల అనంతరం సభా ప్రాంగణం వద్ద పనులను ప్రారంభించారు.

నేడు వైయస్సార్ చేయూత చెక్కులు పంపిణీ

- ఏపిఎం గోపాలకృష్ణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన మహిళలకు వైయస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం నేడు అనగా గురువారం 14వ తేదీ ఉదయం 11 గంటలకు పొదిలి మంజునాథ కళ్యాణ మండపంలో జరుగుతుందని కొనకనమిట్ల ఇందిరా క్రాంతి పదం ఏపిఎం గోపాలకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజ కవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ చేయూతకు అర్హులైన మహిళలు విధిగా హాజరు కావాలని గోపాల కృష్ణ కోరారు.

వివాహ వేడుకల్లో తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని పాతూర్ నందు గవదకట్ల చిన్న మాలకొండయ్య కుమార్తె మౌనిక వివాహ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హనుమంతునిపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు , క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

శివయ్య స్వామి ఇరుముడిలో పాల్గొన్న ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఖమ్మం పట్టణంలోని బుధవారం హనుమంతునిపాడు మండల ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి మేనల్లుడు శివ మాల వేసి 41 రోజు మాల దీక్షలో ఉండి శివ స్వామి ఇరుముడి కట్టుకొని శ్రీశైలంలో వెలసి ఉన్న శివయ్య స్వామి దర్శనం కోసం బయలుదేరుతున్న సందర్భంగా ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి దంపతులు వరలక్ష్మి పాల్గొని శివయ్య స్వామికి ఇరుముడిలో కానుకలు వేసి శివయ్య స్వామికి పూలమాలలు వేసి ఆశీస్సులు తీసుకున్నారు.

తిరుమలేశుని సన్నిధిలో ఎమ్మెల్యే బుర్రతో గంగసాని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు, నెల్లూరు జిల్లా కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ను వెంకటేశ్వరస్వామి సన్నిధిలో వైసీపీ పామూరు మండల అధ్యక్షు లు, నెల్లూరు జిల్లా కందుకూరు పరిశీలకులు గంగసాని హుస్సేన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పదో తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మెర్రి పిచ్చయ్య తన సొంత నిధులను నుంచి ఖర్చు చేసి బుధవారం పంపిణీ చేశారు. వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలు, సూచనలు తెలియజేస్తూ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. దాత డాక్టర్ మెర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. పది సాధించిన మార్కుల ఆధారంగా కొన్ని కోర్సుల్లో, ఉద్యోగాల్లో వెయిటేజ్ లభిస్తుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తమ సబ్జెక్టు రాయటంలో మెలకువలు, సులువుగా మార్కులు ఎలా తెచ్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు తమకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన డాక్టర్ మెర్రి పిచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు.

నియోజకవర్గ ప్రజా శ్రేయస్సే లక్ష్యం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ అభివృద్ధి,నియోజకవర్గ ప్రజలకు శాంతియుత పాలన అందించడమే లక్ష్యంగా చేశామని నియోజకవర్గ వైస్సార్సీపి ఇంచార్జి కరణం వెంకటేష్,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి,వైస్సార్సీపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కరణం వెంకటేష్,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ చీరాల ఆర్టీసీ బస్టాండ్ లోపల వెలుపలకు అప్రోచ్ సిమెంట్ రోడ్డు,డ్రైనేజీ పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు లేకుండా తొలగించమన్నారు.మసీదు సెంటర్లో ప్రధాన రహదారి డౌన్లో ఉండి చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం అయ్యేవి మునిసిపాలిటీ సాధారణ నిధులు రూ.90 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్, స్లాబు కల్వర్టు,మురుగు నీటి కాలువలు అభివృద్ధి పరచి సిమెంట్ రోడ్డు విస్తరణ చేశామన్నా రు.చీరాల అభివృద్ధి ఎజెండాగా పనిచేశామని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యమని న్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,డాక్టర్ పరికూటి అమృత పాణి,డాక్టర్ ఐ బాబూరావు,రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, రాష్ట్ర యువజన సెక్రటరీ యాతం మేరీబాబు,జిల్లా కార్యదర్శి శిఖా సురేష్,జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ,జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్,బత్తుల అనిల్,కంపా అరుణ్, కలవకూరి యానాదిరావు,షేక్ కబీర్, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు,షేక్ మహిమూద్,వాసిమల్ల బ్రదర్స్,పైడి రాజేష్,గరికపాటి సుధీర్,బొల్లాపల్లి అనిల్,జంగా ప్రేమ్ కుమార్,తలకాయల సుధీర్,గోసాల అశోక్,మునిసిపల్ డీఈ ఐసయ్య,ఏఈ కట్టా రవి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ఎయిడెడ్ సమస్యలపై సచివాలయ సంఘ అధ్యక్షునితో టీచర్స్ గిల్డ్ చర్చలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు అంబేడ్కర్ భవనం నందు రాష్ట్ర సచివాలయ సంఘ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డిని కలిసి ఎయిడెడ్ సమస్యలపై ఏపీ టీచర్స్ గిల్డ్ నాయకులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా టీచర్స్ గిల్డ్ నాయకులు మాట్లాడుతూ ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియమకాల జీవో విడుదల చేయాలని, ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పూర్తి సర్వీస్ కేటాయించాలని, ప్రస్తుతం పని చేయుచున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసే తెలుగు హిందీ మరియు పిఈటిలకు పదోన్నతి సౌకర్యం కల్పించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు పూర్తి బాధ్యత మండల విద్యాశాఖ అధికారులు కేటాయించాలని వివరించారు.ఈ సందర్భంగా కాకర్ల వెంకట రామ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో రెండు డిఏలు లేదా ఇంటీరియం రిలీఫ్ ను ప్రకటించే విధంగా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి,ఆర్థిక కార్యదర్శి కే రమేష్ పాల్గొన్నారు.

ఉగ్ర గెలుపునకు కృషి చేస్తా: ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి జనసేన,బీజేపీ,టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యానని పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునిగా చేరుతున్నానని ప్రకటించారు. నేటి నుండి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు తన శక్తి వంచన కృషి చేస్తానని తెలిపారు. చేరిక కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయా ల్సిందిగా కోరారు. చేరికకు ముందు బైపాస్ దగ్గర పెట్రోల్ బంకువద్ద నుండి కందుకూరు రోడ్డు, నెల్లూరు రోడ్డు మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, పువ్వాడి రాజయ్య ఫంక్షన్ హాల్ వద్దకు ర్యాలీ నిర్వహించబడు తుందని వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్ డివి మనోహర్, పందిటి హరీష్, మన్నం రమణయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఆదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, షేక్ తాజా రహంతుల్లా, యారవ ప్రసాద్ రెడ్డి, పువ్వాడివ వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్), ఇర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, దేవరపు మాల్యాద్రి, మోబీన మౌలాలి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఉపవిద్యాధికారి చంద్రమౌళి

విశాలాంధ్ర-పామూరు : పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్కాపురం ఉప విద్యాధికారి చంద్రమౌళి అన్నారు. బుధవారం మండలములోని వీరభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రమౌళి పై చదువులకు తొలి మెట్టు అన్నారు. పది పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ విద్యలో మీకు నచ్చిన కోర్సులు ఎంపిక చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉప విద్యాధికారి చంద్రమౌళి, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు లను సన్మానించారు. కార్యక్రమంలో పువ్వాడి రామారావు ఉపాధ్యాయులు వై రామచంద్ర రెడ్డి, ఏవి సుబ్బరాజు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణం,జిబిసి రోడ్డులోని ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ ప్రక్కన మండపాటి ఆంద్రేయ ఫ్రైడ్ వింగ్స్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టీడీపీ నాయకులు తాత జయప్రకాష్ నారాయణ, తానికొండ దయ బాబు, గోలపల శ్రీను,ముక్కాముల శివ, తోట నారాయణ,ఫరిది మస్తాన్,కర్పూరావు రామారావు,విన్నకోట వీరయ్య నాయుడు,పరిస రమేష్,కావూరి శ్రీనివాస రెడ్డి, తాత చినబాబు,కొల్లూరి వెంకటరావు, సూరగాని శేఖర్, విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతలో భాగంగా ఫామ్స్ 6,7,8 పెండెన్సీ, ఎపిక్ కార్డ్స్ జారీ తదితర అంశాలపై బుధవారం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, రాష్ట్రంలో త్వరలో సాధారణ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడనున్న దృష్ట్యా, పెండింగ్ లో ఉన్న ఫామ్స్ 6,7,8 లను త్వరితగతిన క్లియర్ చేసేలా చర్యలు చేపట్టాలని, అలాగే జారీ చేయబడిన ఎపిక్ కార్డ్స్‌ను త్వరగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి పి పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఫామ్స్ 6,7,8 కు సంబంధించి 6,178 పామ్స్ పెండింగ్ లో వున్నాయని, పెండింగ్ లో ఉన్న పామ్స్ ను త్వరగా క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలియజేసారు. గత వారం 13,500 పామ్స్ పెండింగ్ లో వుండగా 7,300 పామ్స్ ను ఈ వారం క్లియర్ చేయడం జరిగిందని వివరించారు. ఒక లక్షా 25 వేల ఎపిక్ కార్డ్స్ జిల్లాకు రావడం జరిగిందనీ, వీటిని ఈ నెల 28 వ తేదీ నాటికి పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలియజేసారు. మరో 65 వేల ఎపిక్ కార్డ్స్ రావల్సివుందని తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - యద్దనపూడి : అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమంది నిరుపేదల పాలిట సీఎం సహాయ నిధి ఒక వరమని పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ అన్నారు.యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన బొల్లా జక్రయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా రూ.2,20,000 విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన వి.సుబ్బరత్నం బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.గ్రంథాలయ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన వి.సుబ్బరత్నంను నిజాంపట్నం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి సత్కరించి అభినందనలు తెలిపారు.

అమ్మ మల్లీ హాస్పిటల్ సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర - చీరాల : రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో ఉంటున్న అమృతపాణి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,నియోజకర్గ ప్రజలు అమ్మ మల్లీ హాస్పిటల్ సేవలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు.వైస్సార్సీపి ఇంచార్జ్ కరణం వెంకటేష్, కరణం బలరామకృష్ణమూర్తులు చీరాల అమ్మ మల్లీ స్పెషలిటీ ఐ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించారు. మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,డాక్టర్ ఐ.బాబు రావు,గోసాల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

తెదేపా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు.బుధవారం స్థానిక కామేపల్లి కళ్యాణ మండపంలో అద్దంకి మున్సిపల్ పరిధిలో పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే బీజేపీ ,టీడీపీ,జనసేన పార్టీల కలయికని ఎమ్మెల్యే తెలిపారు.

గీతాంజలి మృతికి సంతాపం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గీతాంజలి మృతికి కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెరుగు నాగార్జున అన్నారు. మండలంలోని నాగులుప్పలపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు తెనాలికి చెందిన బీసీ మహిళ (విశ్వబ్రాహ్మణ) గొల్తి గీతాంజలి కుటుంబానికి అందడంతో ఆమె ఎంతో సంతోషంగా సోషల్ మీడియాతో అమాయకంగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పింది. ఆ విషయం జీర్ణించుకోలేక ఆమెపై టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సోషల్ మీడియా ప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయటం ప్రారంభించారు. దీంతో ఆ ట్రోలింగ్‌లు చూసి తట్టుకోలేక ఆమె రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నాగులుప్పలపాడు మండల కేంద్రములో మహిళా సంఘాలతో కలిసి మంత్రి మేరుగ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షుడు పొలవరపు శ్రీమన్నారాయణ, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోలినేని కోటేశ్వరరావు, ఎంపీడీవో మహాలక్ష్మి తోకల శ్రీనివాసరావు, కోమట్ల త్రినాథ్ రెడ్డి బక్క ఆనంద్ ఇమ్మిశెట్టి బాలకృష్ణ, వైసీపీ నాయకులు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి మండలంలోని చందోలు గ్రామానికి చెందిన వైసీపీ చందోలు గ్రామ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో 24 మంది వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.నియోజకవర్గ టీడీపీ,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సమక్షంలో బుధవారం తెలుగుదేశంలో చేరారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ వారిని పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నరేంద్ర వర్మ సూచించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు.రాబోయేది టీడీపీ,జనసేన,బిజెపి పార్టీల ప్రభుత్వమేనని నరేంద్ర వర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు ఎండి అఫ్జల్, ఖాసీం, శ్రీధర్ వర్మ, గోలపాల శ్రీను, అన్వర్, సలీం, సైదా, అమీర్, సాగర్, ఫెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ఎం పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - చీరాల : పేరాలలోని ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ప్రధానోపాధ్యాయుడు బి.సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పేరలిలో పోషకాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి పడమర గొల్లపాలెంలో పోషకాహార పక్షోత్సవాలు ఐసీడీస్ సూపర్ వైజర్ ఎం.నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాల ఆవశ్యకత గురించి ఆకుకూరల బలవర్ధత గురించి తెలిపారు. చిరుధాన్యాలు వాడటం వలన గర్భిణులు,బాలింతలలో రక్తహీనత నివారించవచ్చునని ఆరోగ్యవంతమైన బిడ్డను సమాజానికి అందించగలమన్నారు. వంటల పోటీలు అత్త,కోడళ్ల మధ్య నిర్వహించి వారిని అభినందించారు. పోషక విలువలు కల్గిన ఆహారం గురించి తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రియాంక,మహిళా పోలీస్ హేమ,ఆశా వర్కర్స్, అంగన్వాడీ కారకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ సీజ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న లారీ ఇరిగేషన్ అధికారులు సీజ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురాంతకం మండలంలోని గణపవరం రెవిన్యూ పరిధిలో వున్న చెరువు నుండి కొందరు వ్యక్తులు మట్టిని రాత్రి వేళ అక్రమంగా చెరువు తవ్వి తరలిస్తున్నారు. అయితే తమకు వున్న సమాచారం మేరకు రాత్రి వేల దాడులు నిర్వహించగా కొన్ని వాహనాలు తప్పించారు. అయితే తమకు దగ్గరలో వున్న మట్టి లారీని వెంటపడగా గుట్ల ఉమ్మడివరం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఇరిగేషన్ డిఈ మురళి తెలిపారు. మట్టి తరలించి లారీ,దాని యజమానిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పినట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేస్తున్నట్లు యస్ఐ సాంబ శివయ్య తెలిపారు. ఈ దాడులలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మి నారాయణ ,గణపవరం పంచాయితీ కార్యదర్శి బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్సిల్స్ పంపిణీ

విశాలాంధ్ర-చీమకుర్తి : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు సిద్ద సుధీర్ శృతిల వివాహ దినోత్సవం సందర్భంగా బుధవారం చీమకుర్తి మండలంలోని 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ ప్యాడ్స్,పెన్స్,పెన్సిల్స్ , సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో శిద్దా సుధీర్ తరపున గోల్డెన్ గ్రానైట్స్ జి.ఎం.ఆదూరి గిరిబాబు, కామాక్షి గ్రానైట్స్ ఇంచార్జ్ శిద్దా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఆదూరి గిరిబాబు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదును బహుమతిగా అందజేస్తామని తెలిపారు. చీమకుర్తి గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

విశాలాంధ్ర-పిసీపల్లి : సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీడీపీ నేతలు అన్నారు. మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం జనసేన కూటమి అసెంబ్లీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో బుధవారం మండల హెడ్ క్వార్టర్ పిసీపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమికి మద్దతివ్వాలని కోరారు.టీడీపీ అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలతో బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సమర్థుడైన చంద్రబాబుతోనే సాధ్యమని రేపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార స్వామి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక చెన్నకేశవనగర్, కస్తూరిపేట ఇంటింటికి తిరిగి ప్రజలకు సూపర్ సిక్స్ గురించి వివరించారు. జనసేన బీజేపీ కలయికతో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి మూర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగుల పున్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డివి రాంబాబు,ఏనుగుల కోటేశ్వరరావు,నాగుల నరేంద్ర,సొంటి కోటయ్య,దివి శ్రీనివాసరావు,వీరంకి రమేష్ బాబు,బెల్లంకొండ శ్రీనివాసరావు,పీరం ఉమామహేశ్వరరావు,చుక్కా కోటయ్య,వేము మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల ఆశీర్వాదం కావాలి

-ఆత్మీయ సమావేశంలో బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు: బ్రాహ్మణులు దేవుడితో సమానం అని, దేవుడిని పూజించినట్లే బ్రాహ్మణుల ఆశీర్వచనం తీసుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలోని తాత లక్ష్మీ కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా శ్రీ వైఖానస సంఘం ఆత్మీయ సమ్మేళనానికి బాలినేని దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గుడికి వెళ్ళినప్పుడు దేవుడిని చూడలేమని బ్రాహ్మణుల ఆశీర్వచనాలు తీసుకుంటే చాలా సంతోషంగా ఉంటుందని బాలినేని తెలిపారు. పేద బ్రాహ్మణులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లస్థలాలు అందజేస్తామన్నారు. ఆశ్రమ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. వేద బ్రాహ్మణులు దంపతులను సన్మానించారు. సిసికెఆర్ అధినేత లక్ష్మణ్ కుమార్ రెడ్డి. డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి. కేశవాచార్యులు. కార్పొరేటర్ శాండిల్య,ఉప్పు గుంటూరు శ్రీనివాసరావు, రవీంద్రనాథ్ రెడ్డి శేషాచార్యులు,భక బ్రదర్ శివారెడ్డి రమేష్ రెడ్డి,కస్తూరి రంగులు పాల్గొన్నారు.

'అరవింద'లో క్యాన్సర్‌కు అరుదైన ప్రక్రియతో వైద్యం

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక ఎన్జీవో కాలనీలోని అరవింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అరుదైన వైద్య ప్రక్రియతో క్యాన్సర్ కు విజయవంతంగా వైద్యం నిర్వహించినట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం నరేంద్రబాబు వెల్లడించారు. హాస్పిటల్ ఆవరణంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన 50 సంవత్సరాల వయస్సు గల రోగి విపరీతమైన వాంతులతో హాస్పిటల్లో చేరారు అన్నారు. పలు పరీక్షల అనంతరం రోగికి క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వాంతులు తగ్గించేందుకు ఆపరేషన్ చేయవలసి ఉండగా, ఎటువంటి ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపిక్ అల్ట్రా సౌండ్ పద్ధతిలో కేవలం గంట వ్యవధిలో విజయవంతంగా వైద్యం నిర్వహించినట్లు తెలిపారు. అరవింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గ్యాస్ట్రో, ఊపిరితిత్తులకు సంబంధించిన అత్యుత్తమ సాంకేతిక పరికరాలతో వైద్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు విభాగం అధిపతి డాక్టర్ ఎన్ వెంకటేష్, పల్మనాలజీ విభాగం అధిపతి డాక్టర్ భాను తేజ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

విశాలాంధ్ర-త్రిపురాంతకం: త్రిపురాంతకం మండల పరిధిలో ఈవియంలపై ఎలక్షన్ సెక్టార్ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం మండలంలోని రాజుపాలెం, త్రిపురాంతకం లోని పాత రామాలయం,అంబేత్కర్ కాలనేరికొన్ని ప్రాంతాలలో కల్పించడం జరిగింది. ఎక్కడైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిష్కారం చూపుతామని సిఐ సుబ్బారావు భరోసా కల్పించారు. ఏ ఓ వరప్రసాద్,వి ఆర్ ఓ కాశిం, రమ్యకృష్ణ,సచివాలయం పాల్గొన్నారు.

బూచేపల్లికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-దర్శి : దర్శి వైసీపీ ఇంచార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఎన్నికల ప్రచారంలో ఘనస్వాగతం పలుకుతున్నారు. బుధవారం నగం పంచాయతీ పరిధిలో 20వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.సాయి అపార్ట్మెంట్ వద్ద మహిళలు స్వాగతం పలికారు ఎస్‌ఎస్సి కాలనీలో పాఠశాలకు మొబైల్ మైక్ బహూకరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద రెడ్డి సతీమణి నందిని లు ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కౌన్సిలర్ కర్ణ భాస్కర్, కృష్ణ రెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రగిరి గురువారెడ్డి, వెంకటేశ్వర్రెడ్డిలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్నికల కమీషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ పరమేశ్వ రరెడ్డితో కలిసి జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు మరియు ఈడిటి లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉన్నందున నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో టీమ్ వర్క్‌గా ఎన్నికల విధులను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్ఓలను ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ నుండి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారి విధులపై చెక్ లిస్ట్‌తో పాటు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, అందుకను గుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, ఆర్ఓలను ఆదేశించారు. ఆర్ఓలు సంబంధిత పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఐటీ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. సీవిజిల్, ఈఎస్ఎం ఎస్ సిస్టం, అన్ని రకాల అప్లికేషన్లపై అవగాహన ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అంశానికి సంబంధించి జిల్లా స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. అలాగే నియోజక వర్గ స్థాయిలో కూడా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందనీ వారికి కేటాయించిన ఎన్నికల విధులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా ఆర్ఓ లు మానిటర్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎంసిసి, ఈఎస్ఎంఎస్, సీవిజిల్, తదితర వాటి నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)కి సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందని, ఫిర్యాదు అందిన వెంటనే సకాలంలో విచారణ చేసి రిపోర్టులు అందించేలా ఆర్.ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల బలోపేతంపై సమన్వయం అవసరమన్నారు. నోటిఫికేషన్ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు, పోలీసు అధికారుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో, గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారుల మధ్య ప్రతి రోజు సమన్వయం ఉండాలన్నారు. జిల్లాలో చెక్ పోస్టులు నడుస్తున్నాయని, అక్కడ సీజర్స్ ముఖ్యమన్నారు. క్రిటికల్, వల్నరబుల్ ప్రాంతాల్లో విలేజ్ అసెస్మెంట్ రిపోర్ట్లు తీసుకోవాలన్నారు. బైండోవర్ కేసులు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులను ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడింగ్ పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజక వర్గాల అర్.ఓ లు ఆయా నియోజక వర్గాల్లో చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, నియోజక వర్గాల అర్.ఓలు, ఈఆర్ఓలు, డిఎస్పిలు, సి.ఐ లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలి

- ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల,వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలోని వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు గ్రామాల్లోని పలు సమస్యలను ఎంపీపీకి విన్నవించుకోగా తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీపీ ఆదేశించారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అందుకు కృషి చేయాలని సూచించారు. సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సర్వసభ సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ కార్యాలయం ఏఓ డి.రమేష్, వైస్ ఎంపీపీలు సుబ్బా రావు,ఉన్నవ వెంకటేశ్వరావు (చంటి), మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మహిళల సమగ్రాభివృద్ధి, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా చేపట్టిన మహత్తర పథకం వైఎస్సార్ చేయూత పథకం అని యర్రగొండపాలెం నియోజక వర్గ సమన్వయకర్త వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండరోడ్ నందుగల వైష్ణవి ఫంక్షన్ హాల్ యర్రగొండపాలెం నియోజక వర్గ స్థాయి వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్ నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో మహిళలను 78,43,12,500 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ 45 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగి అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళ సోదరణులకు ఏడాదికి రూ.18,750 చొప్పున జగనన్న అందిస్తున్నారని తెలిపారు. మహిళలకు చేదోడుగా చేయూత నందించిన ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికలలో మీరు అండదండలు అందించి మరో మారు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిరణ్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, జడ్పీటీసీ విజయ భాస్కర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు బీసీ సెల్ ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రమును బుధవారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు.ఎండల తీవ్రతకు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని టీడీపీ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డిపాటి శ్రీనివాసరావు,కూరపాటి జగన్,మీసేవ శ్రీనివాసరావు,కొండ్రగుంటి శివ,మక్కెన శేఖర్ బాబు,షేక్ బాబు,లక్కి పోగు సుమన్,ఏవి కృష్ణ, కూరపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.